ప్రజాశక్తి
శుక్రవారం 3 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

సిఎం జగన్‌తో బాలినేని భేటీ

అన్ని విషయాలూ చర్చించామన్న మాజీ మంత్రి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం జగన్‌తో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. సిఎం క్యాంపు ఆఫీసులో జరిగిన ఈ భేటీలో పలు అంశాలుపై చర్చ నడిచినట్లు సమాచారం. బాలినేని ఏఏ అంశాలపై ఇటీవల అసంతృప్తిగా ఉన్నారో వాటన్నింటినీ సిఎం జగన్ దృష్టికి తీసుకుపోయారు. జిల్లాలో పార్టీ స్థితిగతులతో పాటు అన్ని విషయాలూ సిఎం జగన్‌తో చర్చించినట్లు మాజీ మంత్రి బాలినేని 'ప్రజాశక్తి'కి తెలిపారు. భేటీలో అంతా సానుకూలంగా చర్చ సాగినట్లు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా సారథ్యంపై సిఎం జగన్ ఈ సందర్భంగా స్పష్టమైన భరోసా ఇచ్చారని సమాచారం. జిల్లాలో పార్టీ పరిస్థితులు, ఎన్నికల నాటికి అనుసరించాల్సిన వ్యూహం, నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలపై చర్చించారు. ఏ నియోజకవర్గంలో ఎవరిని అభ్యర్థిగా పెడితే గెలుపునకు అవకాశాలుంటాయో ఆ విషయాలను కూడా సిఎం వద్ద ఉంచినట్లు సమాచారం. వీటితో పాటు నకిలీ స్టాంపుల వ్యవహారంపై బాలినేని శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారుల తీరుపై అసంతృప్తిగా ఉన్నారు. కలెక్టర్, ఎస్పీలను సిఎంఒకు పిలిపించి దిశానిర్దేశం చేయించారు. ఇప్పుడు బాలినేని సిఎంతో ఈ విషయాలను కూడా చర్చించారు. కొన్ని అంశాలపై తన బంధువులే తనపై ఆరోపణలు చేయిస్తున్నారని బాలినేని అసంతృప్తిగా ఉన్న సంగతి తెలిసిందే. తన సమీప బంధువు టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ పాత్రపైనా బాలినేని ఈ భేటీలో సిఎం వద్ద ప్రస్తావించినట్లు తెలుస్తోంది. జిల్లాలో పార్టీ పరిస్థితిపై తన పరిశీలనలో ఉన్న అన్ని అంశాలను సిఎంకు వివరించినట్లు సమాచారం. బాలినేని తాను ఏఏ అంశాలపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారనే విషయాలన్నీ సిఎం జగన్‌తో చర్చించినట్లు తెలిసింది. నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములకు సంబంధించి నిధులు విడుదల విషయం కూడా సిఎం జగన్‌తో చర్చించారు. ఎన్నికల నాటికి పేదలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందని సిఎంకు నివేదించారు. నిధుల విడుదలపై సిఎం సానుకూలంగానే స్పందించారని బాలినేని తెలిపారు. బాలినేని చుట్టూనే ఇటీవల అనేక పరిణామాలు ప్రచారాలు సాగిన నేపథ్యంలో సిఎంతో భేటీపై రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. పార్టీ నేతలు, ఎమ్మెల్యేల్లోనూ బాలినేని భేటీపై ఉత్కంఠ చర్చ నడుస్తోంది.

రబీ సాగుకూ గడ్డు కాలమే..

- వర్షాభావంతో ముందుకు సాగని దైన్యం
- వానల్లేక ఇప్పటికే 49 వేల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు ఎండుముఖం
- పొగాకు సాగుపై తీవ్ర ప్రభావం...
- సాగర్ ఆయకట్టులోనూ ఇదే పరిస్థితి

మార్కాపురంలో ఎండిన కంది పంట

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో సుమారు 28 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులున్నాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు సైతం ఎండుముఖం పట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం కరువు గుర్తింపులో నిర్లక్ష్యంపై రైతులు భగ్గుమంటున్నారు. జిల్లా అధికారులు పంపిన నివేదికలనూ బుట్టదాఖలు చేశారు. అంటే కరువు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించే పరిస్థితి లేదు. వ్యవసాయం బాగా లేకపోయినా ఉన్నట్లుగా ప్రచారం చేసుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఇదొక తరహా ఎత్తుగడగానే భావించక తప్పదు. ఇక ఇదే పరిస్థితి రబీపైనా కనిపిస్తోంది. వర్షాభావంతో రబీ సాగు అయోమయంలో పడింది. వర్షాలు లేవు. అక్టోబరులో వర్షం జాడే లేదు. సెప్టెంబరులోనే వర్షాలు కురిశాయి. ఆ నెలలోనే పంటల సాగు జరిగింది. తర్వాత వర్షాలు లేక వేసిన పంటలు కూడా ఎండుముఖం పట్టాయి. అక్టోబరు నుంచీ రబీ సీజన్ మొదలైంది. ఇంతవరకూ వానల్లేవు. దీంతో వేసిన కొద్దిపాటి పైర్లు కూడా ఎండుముఖం పట్టాయి. ఇప్పటికే ఖరీఫ్‌లో సాగుచేసిన పంటల్లో 49,288 హెక్టార్లు ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వానికి నివేదిక పంపారు. రబీలోనూ సాగుపై నమ్మకం కనిపించడం లేదు. వర్షాలపై ఆధారపడి జరిగే సాగు కంటే సాగర్ కాలువ కిందే ఎక్కువ సాగు ఉంది. మాగాణి గానీ, ఆరుతడి గానీ కుడి కాలువ కింద ఉమ్మడి జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో పంటల సాగు ఉంది. ఇపుడు ఆ ఆయకట్టు అంతా అయోమయంలో పడింది. ఏ పంటలు వేయాలో తెలియడం లేదు. వర్షాలు కురిస్తే కొన్ని ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే అవకాశం ఉంది. అయితే వర్షాలు లేవు. సాగర్ ఆయకట్టంతా ఇప్పుడు గందరగోళంగానే ఉంది. అక్కడక్కడా వేసిన నార్లు కూడా ఎండిపోతున్నాయి. నీటిచుక్క ఎక్కడా లేదు. రబీలో సాధారణ విస్తీర్ణం 1,72,909 హెక్టార్లు కాగా.. ఇప్పటివరకూ 13,977 హెక్టార్లలో వివిధ పంటలు వేశారు. అంటే 8.09 శాతంగా విస్తీర్ణంలో సాగు జరిగినట్లు వ్యవసాయశాఖ గణాంకాలు కనిపిస్తున్నాయి. భారీగా సాగు జరిగే పంటల్లో సాగర్ ఆయకట్టులో మాగాణి విషయాన్ని పక్కనపెడితే మెట్టప్రాంతాల్లో పొగాకు సాగు కీలకంగా ఉంది. జిల్లాలో ప్రధాన వాణిజ్య పంటగా ఉన్న పొగాకు సాధారణ విస్తీర్ణం 27,345 హెక్టార్లు కాగా ▶ 2లో

పంట కాలువలకు మరమ్మతులేవీ?

- పూడికలు కూడా తీయని పరిస్థితి..
- ఉన్న నీరూ సరిగ్గా రాక రైతుల ఇబ్బందులు

మరమ్మతు పనులకు నోచుకోని ఓ పంట కాలువ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కృష్ణా, పశ్చిమ డెల్టా పరిధిలో ఉన్న పంట కాలువలు ఏళ్ల తరబడి సక్రమంగా మరమ్మత్తులకు నోచుకోని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావంతో జలాశయాల్లోకి నీరు చేరలేదు. ఈ కారణంగా అందుబాటులో ఉన్న కొద్దిపాటి క్యూసెక్కుల నీటిని అధికారులు వారబందీ విధానంలో కాలువలకు వదులుతున్నారు. అయితే గత మూడేళ్లుగా డెల్టా పరిధిలోని పంటకాలువలు మరమ్మత్తులకు నోచుకోలేదు. సాధారణంగా వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే వేసవి కాలంలో పంట కాలువ మరమ్మత్తుల పనులు చేపట్టి పంటల సాగు నాటికి పూర్తి చేయాలి. అయితే గడిచిన వ్యవసాయ సీజన్లలో ఏనాడూ కూడా సకాలంలో పనులు చేపట్టి పూర్తి చేసిన పరిస్థితి లేదు. పంట కాలువల మరమ్మత్తుల ప్రణాళిక సిద్ధం చేసి టెండర్లు పిలిచే నాటికి జూన్ వస్తుంది. గత వ్యవసాయ సీజన్లలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల్లో జరిగిన జాప్యం వల్ల వారు పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. అధికారులు కాంట్రాక్టర్లకు నచ్చజెప్పి టెండర్లు వేసే నాటికి వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుంది. కాలువల్లోకి నీరు రావడంతో పనులు జరిగే పరిస్థితి ఉండటం లేదు. ఈ సీజన్‌లో జూన్ మొదటి వారంలోనే కాలువకు నీరు విడుదల చేశారు. ఈ కారణంగా చేపట్టిన పనులు కూడా అరకొరగా సాగాయి. కాలువల్లో పూడికలు తీయకపోవడం, గట్లను పటిష్టం చేయని కారణంగా ప్రస్తుతం కాలువలకు విడుదల అవుతున్న కొద్దిపాటి సాగునీరు వేగంగా దిగువకు వచ్చే వీలు లేకపోయింది. గుర్రపు డెక్క, తూటికాడలు కూడా కొన్ని కాలువల్లో తీసింది లేదు. కొమ్మమూరు కాలువ ఏళ్లతరబడి మరమ్మత్తులకు నోచుకోలేదు. ఈ కారణంగా పలు ప్రాంతాల్లో రైతులు గత నెలలో పంటకాలువల మరమ్మత్తుల కోసం చందాలు వేసుకుని వారే కాలువల్లో పూడికలు తీయించుకున్నారు. సదరు కాలువల్లో ఇంజన్లు పెట్టి సాగునీరు పంట పొలాలకు ఎత్తిపోవడం జరిగింది. కాలువ మరమ్మతుల పనులు సకాలంలో పూర్తి చేసి ఉంటే వచ్చిన నీరు వేగంగా దిగువ భూములను వచ్చేదని రైతులు చెబుతున్నారు. కనీసం పూడికలు కూడా తీయక తాము ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. జిల్లాలో జలవనరుల శాఖ నేతృత్వంలో జరుగుతున్న పంట కాలువల పూడికతీత, మరమ్మతు పనుల కోసం రూ.4.6 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో 66 పనులు చేపట్టారు. అందులో 45 పనులు ఇప్పటికీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరో 14 పనులు నేటికీ టెండర్ దశలో ఉన్నాయి. మరో 7 పనుల ఊసే లేకుండా పోయింది. వేమూరు ఛానల్ కింద 20 పనులు, బాపట్ల ఛానల్ కింద 15 పనులు, పర్చూరు ఛానల్ కింద 10 పనులు జరుగుతున్నట్లు చెబుతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జరిపిన సమీక్షలో పనుల పురోగతిపై చర్చించారు. అధికారికంగా అనుమతులు వచ్చి టెండర్ల ప్రక్రియ 3 నెలల క్రితమే పూర్తి అయినప్పటికి సదరు పనుల్లో 50 శాతం పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుత్తేదారులతో ▶ 2లో

ఒంగోలులోని సాగర్ హోటల్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

పేదల గుడిసెల తొలగింపు దుర్మార్గం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి ▲ 8లో

కిడ్నీ రోగుల సమస్యలపై

శాసనమండలిలో ఎమ్మెల్సీ ప్రస్తావన

సాగర్‌నీటిని అందజేయాలని లక్ష్మణరావు విజ్ఞప్తి

ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు అర్జీ ఇస్తున్న కిడ్నీవ్యాధి బాధితులు (ఫైల్)

ప్రజాశక్తి-పిసిపల్లి

పీసీపల్లి కిడ్నీ రోగుల సమస్యపై శాసనమండలిలో ఎంఎల్‌సి లక్ష్మణరావు గురువారం జీరో అవర్లో ప్రస్తావించారు. పీసీపల్లి మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారని, డయాలసిస్ రోగులు కూడా ఎక్కువగా ఉన్నారని, కలుషిత నీరు, ఫ్లోరిన్ అధికంగా ఉన్న నీరు తాగటమే ఇందుకు కారణమని ఆయన వివరించారు. పిసిపల్లి మండలానికి సాగర్ నీటిని అందజేయాలని అడుగగా దానికి సమాధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ ▶ 2లో

రబీ సాగుకూ గడ్డుకాలమే.!

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకూ సాగు కేవలం 2274 ఎకరాల్లోనే జరిగింది. ఇప్పుడు ముమ్మరంగా పొగాకు నాట్లు పడే సీజన్. ఎక్కడా నీళ్లు లేవు. పైగా వర్షాలు లేవు. సాగర్ కాలువల్లోనూ నీళు లేనందున పొగాకు నాట్లు నిలిపేశారు. ట్యాంకర్లతో ఇప్పుడు నీళ్లు తెచ్చి నాట్లు వేసినా రేపు ఆరుతడి పంటలకు నీటిని ఎక్కడ నుంచి తేవాలనే ప్రశ్న ముందుకు వచ్చింది. అందుకే పొగాకు నాట్లు చాలా చోట్ల నిలిపేశారు. కొమ్మమూరు కాలువకూ నీళ్లు లేనందున పర్చూరు వ్యవసాయ డివిజన్‌లోనూ ఇదే పరిస్థితి. రైతుల ఆదాయంపై ఇది తీవ్ర ప్రభావం చూపేలా ఉంది. గతేడాది ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. రైతులకు పొగాకు వల్ల పెద్దగా నష్టం ఏమీ లేదు. ఈ ఏడాది ఆశలతో ఉన్నారు. ముందుగానే కౌలు చెల్లించి కౌలు రైతులు పొలాలను తీసుకున్నారు. ఏ విత్తనం వేయలేదు. కౌలు రైతులు నిలువునా మునిగారు. ఇంకా శనగ, మిర్చి, పత్తి వంటి వాణిజ్య పంటలకూ దారి కనిపించడం లేదు. ఈ ఏడాది వ్యవసాయ రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడే ప్రమాదం కనిపిస్తోంది. ఇప్పటికే మార్కెట్‌లో కృత్రిమ కొరతతో అనేక వ్యవసాయోత్పత్తుల ధరలను పెంచారు. ధాన్యం పంట లేదనే సాకుతో బియ్యం ధరలు పెంచారు. టమోటా, ఉల్లి ధరలు మళ్లీ ఎగబాకుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్‌తో. రబీ సాగుకూ కరువు పరిస్థితులు సవాలుగా మారాయి.

కిడ్నీ రోగుల సమస్యలపై శాసనమండలిలో ఎమ్మెల్సీ ప్రస్తావన

(మొదటిపేజీ తరువాయి)

17న సిపిఎం చేపట్టిన పోరు యాత్రలో భాగంగా ఆయన పిసిపల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు కిడ్నీ రోగులు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయాన్ని శాసనమండలిలో ప్రస్తావించినట్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తెలిపారు. తక్షణం నాగార్జునసాగర్ నీటిని పిసిపల్లి మండలంలోని ప్రతి ఇంటికీ అందజేయాలని కోరారు. డయాలసిస్ చేయించుకున్న రోగులను ఇంటికి ఉచితంగానే చేర్చాలనే విషయంపై చర్చించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు జీరో అవర్లో ఈ సమస్యలపై ప్రశ్నించగా ప్రభుత్వం సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. పీసీపల్లి మండలంలో భూగర్భ నీటిలో ఫ్లోరిన్ అధికంగా ఉందని, అందువల్లనే ఎక్కువ మందికి కాళ్లు నొప్పులు, ఒళ్లు నొప్పులు, కాళ్లు వంకర్లు లాంటి జబ్బులతో బాధపడుతున్నారని చెప్పారు. నొప్పుల మాత్రలు అధికంగా మింగటం వల్ల కిడ్నీలు చెడిపోయి ఎక్కువమంది కిడ్నీ రోగులుగా మారారని తెలిపారు. ప్రస్తుతం మండలంలో సుమారుగా 1,500 మంది దాకా కిడ్నీ రోగులు ఉన్నారని, డయాలసిస్ చేసుకున్న వారి సంఖ్య కూడా అధికంగానే ఉందని ఆయన వివరించారు. కాబట్టి వీటన్నిటికీ ఏకైక పరిష్కారంగా నాగార్జునసాగర్ నీటిని అందజేయాలని కోరానని చెప్పారు.

పంట కాలువలకు మరమ్మతులేవీ?

(మొదటిపేజీ తరువాయి)

పనులు చేయించకుండా అధికారులు ఏమి చేస్తున్నారని నిలదీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు పనులు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కాలువల్లో నీరు ఉన్న సమయంలో మరమ్మతులు ఎలా చేస్తారంటూ ఇంజనీర్లను ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విడుదలైన జలాలను వారాబందీ విధానంతో ఆయకట్టు చివరి భూములకు అధికారులు నీరందించే చర్యలు చేపట్టాల్సి ఉంది. కష్ణా పశ్చిమ డెల్టా ద్వారా ప్రస్తుతం నాలుగు వేల క్యూసెక్కుల వరకు నీరు వారాబంధీ విధానంలో గుంటూరు, బాపట్ల జిల్లాలకు విడుదల చేస్తున్నారు. చీరాల కెనాల్ కింద 72 వేల ఎకరాలకు నీరందేలా చూడాల్సి ఉంది. ప్రస్తుత అనుభవాల దష్ట్యా రానున్న వ్యవసాయ సీజన్‌లో అయినా సాగునీటి కాల్వల పూడికతీత, మరమ్మతు పనులపై వార్షిక ప్రణాళికను మందస్తుగానే రూపొందించి సాగునీరు విడుదలకు ముందుగానే పూడికతీత, మరమ్మతు పనులు చేయాల్సి ఉంది.

మాట్లాడుతున్న న్యాయవాది జావీద్ అన్వర్

నేడు తులసిరెడ్డి మార్కాపురం రాక

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసి రెడ్డి శుక్రవారం మార్కాపురం పర్యటనకు వస్తున్నారు. అందులో భాగంగా స్థానిక ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, న్యాయవాది సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ మాజీ మంత్రి తులసి రెడ్డి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఇందిరమ్మ కాలనీలో పర్యటించి అక్కడి మౌలిక సదుపాయాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కాలే మస్తాన్, మార్కాపుం గ్రామీణ సమన్వయ కమిటీ సభ్యులు దూదేకుల ఖాసిం వలి, జిల్లా రైతు సంఘం నాయకుడు గాలి వెంకటరామిరెడ్డి, సొంటి వెంకటరెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

ఇసుక లారీలు అడ్డగింత

చీరాల : మండల పరిధిలోని కావూరివారిపాలెం రైతుల పొలాల్లో అక్రమంగా ఇసుక తవ్వి తరలిస్తున్న లారీలను సిపిఎం నాయకుల సహకారంతో రైతులు గురువారం రాత్రి అడ్డుకున్నారు. గత కొద్దిరోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా రైతుల భూములను ఇసుక తరలిస్తున్నారు. ఈ విషయంపై రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఇసుక తవ్వకాలపై అధికారులు సర్వే చేశారు. ఐదు వేల క్యూబిక్ మీటర్ల మేర తవ్వకాలను అనుమతి తీసుకుని 2లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వినట్లు అధికారులు లెక్కలు తేల్చారు. దీంతో అధికారులు తవ్వకాలను అధికారులు నిలిపేశారు. గురువారం రాత్రి మళ్లీ ఇసుక లారీల్లో తరలిస్తుండగా కావూరివారిపాలెం గ్రామంలో గ్రామస్తులు అడ్డుకున్నారు.

'గ్రామదర్శిని'

ప్రజాశక్తి-చిన్నగంజాం

మండల పరిధిలోని పల్లెపాలెం గ్రామ పంచాయతీలో గురువారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, చీరాల డిఎల్‌పిఒ డి. హనుమంతరావు మాట్లాడుతూ నిర్దేశించిన అంశాలను పరిశీలించేందుకు గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూపారాణి, ఇఒపిఆర్‌డి వేణుగోపాల కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి కృపారావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MAMILLAPALLI SRIVIDYA**, **W/O. MAMILLAPALLI PAVAN PRASAD**, Resident of Door No : 8- 71,Mangamur Donka, Near Umamaheswara College, Lawyer Pet, ONGOLE, Prakasam Dist - 523002 ,Andhra Pradesh. Have changed my name from **MAMILLAPALLI SRIVIDYA** (OLD NAME) to **BELLAMKONDA SRIVIDYA** (NEW NAME) for all further purposes vide affidavit sworn before public notary dated.03-10-2023.

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.ఎస్.నెం.165/2020

నారపుశెట్టి కోటేశ్వరి ....వాది

వర్సెస్

అచ్చనాల ధనలక్ష్మీ వగైరా ...ప్రతివాదులు

టు

డి2

అచ్చనాల శివ అలియాస్ శివకుమారు తండ్రి లేటు అచ్చనాల శ్రీను. డోర్ నెంబరు 14-137 పుచ్చమిట్ల, దరిశి గ్రామం, దరిశి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు వాది దావ పరిహారము కోరి మీపై దావ దాఖలు చేసి ఉన్నాడు. కనుక మీకు ఏమైన అక్షేపణలు ఉన్నచో తే.15-11-2023 ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

వాయిదా : 15-11-2023

దరిశి — **వడ్డమాని శ్రీనివాసశాస్త్రి**

తేది: 31-10-2023 — **అడ్వకేట్,దరిశి**

సెల్ నెం: **9440109385**

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No.598/2022
I.A.No.632/2019
A.S.No. /2019

ముక్కు వెంకటేశ్వర రెడ్డి - పిటిషనర్ / అప్పిలెంట్

Vs

అల్లు తిరుపతమ్మ
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

To,

R5. **తప్పెట్ల సుబ్బయ్య,** తండ్రి **కోటయ్య,** వ్యవసాయం, సందారం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

R6. **దమ్ము కనకమ్మ,** భర్త **శ్రీను,** వ్యవసాయం, విప్పర్ల గ్రామం, రొంపిచర్ల మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

పై నెంబరు పిటిషనర్ / అప్పిలెంట్ మీ మీద (U/o.22, R4 Of CPC) పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 07-11-2023** కి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు **ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 07-11-2023

కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు అడ్వకేట్

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No.597/2022
I.A.No.632/2019
A.S.No. /2019

ముక్కు వెంకటేశ్వర రెడ్డి - పిటిషనర్ / అప్పిలెంట్

Vs

అల్లు తిరుపతమ్మ
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

To,

R5. **తప్పెట్ల సుబ్బయ్య,** తండ్రి **కోటయ్య,** వ్యవసాయం, సందారం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

R6. **దమ్ము కనకమ్మ,** భర్త **శ్రీను,** వ్యవసాయం, విప్పర్ల గ్రామం, రొంపిచర్ల మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

పై నెంబరు పిటిషనర్ / అప్పిలెంట్ మీ మీద (U/s.5 Of L.Ac) పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 07-11-2023** కి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు **ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 07-11-2023

కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు అడ్వకేట్

నోటీసు

అండర్ ఆర్డరు5 రూలు 20 ఆఫ్ సివిల్ ప్రొసీజరల్ కోడ్

ఓ.ఎస్.నెం.129/2023

కెనరా బ్యాంక్, కనిగిరి తరుపున వారి బ్రాంచ్ మేనేజర్ ..... వాది

మరియు

శ్రీ ఇరువూరి నరసారెడ్డి మరియు ఒకరు ...ప్రతివాదులు

టు

శ్రీ ఇరువూరి నర్సారెడ్డి, తండ్రి వెంకటేశ్వర్లు, ఇంటి నెంబర్:9-564, ఇందిరా కాలనీ, కనిగిరి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా గారికి

పై నంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు పత్రికా ముఖంగా ఆదేశించి యున్నారు. కావున మీరు తే.29-11-2023 దిన ఉదయం గం 10.30కు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీ వకీలు ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున దావాను తీర్మానించబడనని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 29-11-2023

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)

ఇట్లు
యం.వి.విజయ కుమార్
వాది తరపు అడ్వకేట్
కనిగిరి ,ప్రకాశం జిల్లా
సెల్: **9490729398**

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No.599/2022
I.A.No.632/2019
A.S.No. /2019

ముక్కు వెంకటేశ్వర రెడ్డి - పిటిషనర్ / అప్పిలెంట్

Vs

అల్లు తిరుపతమ్మ
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

To,

R5. **తప్పెట్ల సుబ్బయ్య,** తండ్రి **కోటయ్య,** వ్యవసాయం, సందారం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

R6. **దమ్ము కనకమ్మ,** భర్త **శ్రీను,** వ్యవసాయం, విప్పర్ల గ్రామం, రొంపిచర్ల మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

పై నెంబరు పిటిషనర్ / అప్పిలెంట్ మీ మీద (U/o.22, R9 (1) Of CPC) పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 07-11-2023** కి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు **ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 07-11-2023

కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు అడ్వకేట్

Ph: 08592-233005

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, భాగ్యనగర్ 1వ లైను- ఒంగోలు.

మహాజన సభ సమావేశము

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, ఒంగోలు యొక్క మహాజన సభ తేది : 15-11-2023 బుధవారం మధ్యాహ్నం గం. 3-00లకు సంఘ ప్రధాన కార్యాలయము నందు సంఘ అధ్యక్షులు శ్రీ తాటిపర్తి సుబ్బారెడ్డి గారి అధ్యక్షతన జరుగును. కావున మహాజన సభ సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది

Dr. Samuel George Institute of Engineering & Technology
Approved By AICTE, New Delhi & Affiliated to JNTUK, KAKINADA.
An ISO 9000 : 2001 Certified Institution
Phone : +918596-200064 (Off)
Mobile : 9618257287, 9849332122
Fax : +918596-223127
Website : www.drsgiet.ac.in
e-mail : sgit.principal@gmail.com
drsgit_35@yahoo.co.in
College Code : 35

SPOT ADMISSIONS NOTIFICATION FOR PGECET (2023-24)

Those who are qualified in GATE -2023/ PGECET-2023 or passed in relevant qualifying examination and prossessing 50% and abovbe for OC and 45% and above for BC/SC/ST and who have not taken admission in any college so far may attend for spot admissions in this college along with all original certificates in between 03/11/2023 to 08/11/2023.

Contact for details: 6300426683, 9440242501.

Principal
Dr. Samuel geoge institute of engineering & technology
Markapur-523316, Prakasam Dist

ప్రజాశక్తి
శుక్రవారం 3 నవంబర్ 2023

పశ్చిమాన తీవ్ర వర్షాభావం

- ఎండిన పంటలు..
- నష్టం అపారం.!

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ప్రాంతంలో ఎటు చూసినా కరవు పరిస్థితులే కనబడుతున్నాయి. గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో వర్షాభావం ఈ ఏడాది వెంటాడింది. భూగర్భ జల మట్టం అందనంత లోతుకు పడిపోయింది. వ్యవసాయ బోరు బావులన్నీ ఒట్టిపోయాయి. ఫలితంగా సాగునీరు లేక అన్ని రకాల పంటలు ఎండిపోయాయి. దీంతో రైతన్నలకు అపార నష్టం మిగలనుంది.!

మార్కాపురం డివిజన్‌లో వ్యవసాయం ప్రధానమైనది. ఈ ఏడాది వాతావరణం అనుకూలించని కారణంగా సాధారణ సాగులో 30 శాతం మేర తగ్గింది. కొందరు దుక్కులు దున్ని సాగు చేయలేదు. సకాలంలో వానలు కురవకపోవడం... బోర్లలో నీరు రాకపోవడంతో పంటల సాగు విస్తీర్ణం పడిపోయింది. ఖరీఫ్‌లో సగటు వర్షపాతం కూడా నమోదు కాలేదు. సాగు చేసిన పంటలపై ఒక్కో రైతు రూ. లక్షకు తగ్గకుండా పెట్టుబడులు పెట్టడం జరిగింది. వర్షాలు ఎగనామం పెట్టడంతో రైతులకు తీవ్ర నిరాశే మిగిలింది. ప్రధానంగా సాగు చేసిన మిర్చి పంట పూర్తిగా ఎండిపోయింది. కంది ఎందుకూ పనికిరాదు.

సాగు చేయని భూమి

మార్కాపురం డివిజన్‌లోని యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల పరిధిలో 83వేల ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 61వేల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేశారు. పత్తి, మిరపతో పాటు కంది, జొన్న, మొక్కజొన్న, ఆముదం, మినుము, పొగాకు ఇతర పంటలు సాగు చేశారు. ఈ పంటల్లో మూడొంతులు ఎండిపోయాయి. ఇప్పటికిప్పుడు భారీ వర్షం కురిసి.. బోర్లలో నీరు లభ్యమైతే కొంతమంది రైతులకు మాత్రమే పంటలు దక్కే అవకాశం ఉంది. ఇప్పుడు వర్షాలు కురుస్తాయన్న నమ్మకం కూడా లేదు. మొత్తానికి సాగు చేసిన పంటలన్నీ ఎండబెట్టుకోవాల్సిందే. కొందరు రూ.లక్షలు వెచ్చించి బోర్లు నిర్మించినా ఫలితం లేకపోతోంది. రైతన్నల కరవు కష్టాలు క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలిసినా స్పందించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా సాయం అందుతే తప్ప ఈ ఏడాది రైతన్న మిగలడనేది పాలకులు గుర్తించాలి.

వ్యవసాయం వదిలి..
కూరగాయల వ్యాపారంతో జీవనం..

తర్లుపాడు మండలంలోని గానుగపెంట గ్రామానికి చెందిన పఠాన్ ఖాశింఖాన్ వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నాడు. భూమిని నమ్ముకుని కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఈ ఏడాది తాను సాగు చేసిన పంటలన్నీ ఎండిపోయాయి. మిరప సాగు చేసుకోవాలని రూ.50 వేల ఖరీదుతో విత్తనాలు కొనుగోలు చేసి నారు పోయగా నీరు లేక ఎండిపోయింది. చేసేదేమీ లేక వ్యవసాయానికి ఈ ఏడాది స్వస్తి పలికాడు. ఉన్న ఊరిలోనే కూరగాయల బండితో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది పొలంలో రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టానని, పైసా తిరిగి రాదని వాపోతున్నాడు.

పఠాన్ ఖాశింఖాన్

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రాజ్‌కుమార్

ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-పెద్దారవీడు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తోకపల్లి సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. ట్రావెల్ బస్సు తోకపల్లి సమీపంలో నిలుపుదల చేయగా కాలకృత్యాలు తీర్చుకునేందుకు నవీన్‌కుమార్ (35) అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా పేపర్ వ్యాన్ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నవీన్‌కుమార్ హైదరాబాద్ నుంచి స్వగ్రామమైన మార్కాపురం మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్దారవీడు ఎస్ఐ రాజ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన భూమని వీరయ్య

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని పొన్నలబైలు చెంచుగూడేనికి చెందిన భూమని వీరయ్య అనుమానాస్పద స్థితిలో బుధవారం మృతి చెందాడు. 10 రోజుల క్రితం కోడి గుడ్ల పంపిణీ వద్ద జరిగిన వివాదంలో వీరయ్యను అదే గూడేనికి చెందిన అంజి కొట్టడం వల్లే తన భర్త వీరయ్య మృతి చెందాడని భార్య అంకమ్మ ఆరోపించింది. గాయాలైన వీరయ్య హనుమంతునిగూడెంలో మృతి చెందాడు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటయ్య తెలిపారు.

క్రైమ్ కాలమ్

లారీ బోల్తా
ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం దిగువమెట్ట పరిధి నల్లమల్ల అటవీ ప్రాంతం అమరావతి టూ అనంతపురం రోడ్ లో లారీ బోల్తా పడి రోడ్డుకు అడ్డంగా పడింది. ఈక్రమంలో ఆ ప్రాంతంలో కిలోమీటర్ దూరం మేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న గిద్దలూరు ఎస్ఐ మహేష్ తన పోలీస్ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలము చేరుకుని రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న లారీని తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. బోల్తా పడ్డ లారీ డ్రైవర్ క్లీనర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి.

కొండచిలువ కలకలం..

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలోని అక్కపల్లి గ్రామ సమీపంలోని పొగాకు పొలాలలో 8 అడుగుల కొండచిలువ కలకలం రేపింది. అటువైపు వెళుతున్న స్థానిక రైతులు ప్రజలు కొండచిలువను గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు కొండచిలువను బంధించి సురక్షితంగా స్థానిక అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దీంతో స్థానిక రైతులు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

కొండచిలువను అడవిలోకి వదులుతున్న దృశ్యం

తగ్గని విష జ్వరాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ప్రాంతంలో గత నెల రోజులు నుంచి విష జ్వరాలు తీవ్ర ప్రతాపం చూపుతున్నాయి. ప్రతిరోజూ యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలకు 200 మంది రోగులు వస్తే వారిలో 100 మంది దాకా విష జ్వరాల బాధితులే ఉంటున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు నీరంతా ఇండ్ల ముందు, రోడ్ల మీద నిలబడి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. రాత్రులందు ఆ దోమలు ప్రజలపై ప్రతాపం చూపిస్తున్నాయి. ఎక్కువగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయి. ఈ వారంలో యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలలో 20 మందికి టైఫాయిడ్, మరో 20 మందికి మలేరియా, నలుగురికి డెంగ్యూ జ్వరాలు నిర్ధారణ అయినట్లు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. ముఖ్యంగా పుల్లచెరువు మండలం మల్లాపాలెం, యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల, త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి గ్రామాల నుంచి విష జ్వరాల బారిన పడిన రోగులు వైద్యశాలకు వస్తున్నారు. అవసరమైన వారు రెండు, మూడు రోజులు వైద్యశాలలోనే ఉండి చికిత్సలు పొందుతున్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగడంతో పాటు నిల్వ ఉన్న పదార్థాలను తినకూడదని డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. జ్వరం రాగానే వైద్యశాలకు వచ్చి చికిత్సలు పొందాలన్నారు. ఇటీవలనే త్రిపురాంతకం గణపవరంలో డెంగ్యూ జ్వరంతో ఒకరు చనిపోవడంతో డెంగ్యూ జ్వరం లక్షణాలు కనిపించగానే ప్రజలు బెంబెలెత్తుతున్నారు. అప్పులు చేసి మరీ గుంటూరు, విజయవాడలోని పెద్దాసుపత్రికి వెళ్లి చాలా మంది చికిత్సలు పొందుతున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి విష జ్వరాలు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జ్వరంతో సెలైన్‌లు పెట్టించుకుంటున్న రోగులు

నివాళులు అర్పిస్తున్న మంత్రి డాక్టర్ సురేష్

'ఆల్ సోల్స్ డే' వేడుకలో మంత్రి

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఆల్ సోల్స్ డే సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ శామ్యూల్ జార్జి, చెరుకూరి థెరిసమ్మల ఘాట్ వద్ద మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించారు. ఆర్‌సిఎం ఫాదర్ జాన్, ఆర్‌సిఎం సిస్టర్స్‌తో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టినరోజును సేవా వేడుకగా జరుపుకోవాలి

ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల

ప్రజాశక్తి-ఒంగోలు

సమాజంలో మానవీయత విలసిల్లేలా పుట్టిన రోజులను ఆర్భాటాలకు పోకుండా అనాథలకు అన్నదానం, వస్త్రదానం, ఇతర వితరణల ద్వారా సేవా వేడుకగా ప్రజలు జరుపుకోవాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. ప్రవాస భారతీయులు వంకాయలపాటి సాంబశివరావు, కవితల కుమారుడు ప్రీతమ్, అమర్త్య జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో గురువారం నిర్వహించారు. ప్రీతమ్ అమర్త్య మేనత్త కొమ్మి రాజేశ్వరి, రమణయ్య దంపతుల ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బొమ్మరిల్లు అనాథ చిన్నారుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి.. ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ప్రీతమ్ అమర్త్య 21వ పుట్టినరోజు సందర్భంగా బొమ్మరిల్లులోని 80 మంది చిన్నారులకు నూతన వస్త్రాలతో పాటు మంచి పౌష్టికాహారంతో కూడిన భోజనం ఏర్పాటు చేసి ప్రీతమ్ కుటుంబ సభ్యులు మానవత్వం చాటారని తెలిపారు. ప్రీతమ్ అమర్త్య మేనత్త కొమ్మి రాజేశ్వరి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు శివం ఫౌండేషన్ నిత్య అన్నదాన సంచార వాహనం ద్వారా అన్నదానం చేశారు. సేవా కార్యక్రమాలలో వంకాయలపాటి సత్యవతి, మారెళ్ళ రాజేశ్వరి, కావ్య, అరుణ, శ్రీదేవి, భారతి పాల్గొన్నారు.

విద్యార్థులకు వస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

చీరాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి

- పట్టణంలో మౌలిక వసతులు మెరుగుపర్చాలి
- భరోసా పత్రాలు కాదు.. నివాస స్థలాలు ఇవ్వండి
- పోస్టర్ ఆవిష్కరించిన సిపిఎం నేతల డిమాండ్
- నవంబరు 3, 4తేదీలలో పాదయాత్రలు

ప్రజాశక్తి - చీరాల

స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఘనమైన చరిత్ర వహించిన చీరాల పట్టణం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్ బాబురావు పేర్కొన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చీరాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని, ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. మురుగు కాల్వలు అస్తవ్యస్థంగా నిర్మించడం వల్ల పారుదల లేక మురుగు నిలిచి అంటు రోగాలు వ్యాపిస్తున్నాయని అన్నారు. సంవత్సరం పొడవు నా దోమల బెడద తప్పటం లేదని అన్నారు. డ్రైన్లు ఆధుని కరించి కుందేరుకు అనుసంధానం చేయాలని కోరారు. కుందేరుకు పారుదల కల్పించాలని కోరారు. కుందేరు మిగులు భూముల్లో పేదలకు భరోసా పత్రాలకు బదులు నివాస స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. లింకు రోడ్లు అభివృద్ధి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అన్నారు. చీరాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరుతూ సిపిఎం నవంబర్ 3, 4 తేదీలలో పట్టణంలో పాదయాత్ర నిర్వహిస్తుందని తెలిపారు. నవంబర్ 8న రాష్ట్ర అభివృద్ధి, విభజన హామీలు అమలు చేయాలని, రాష్ట్రంలో కరువు మండలాలను వెంటనే ప్రకటించాలని, సాగునీరు తాగునీరు సమస్యలు పరిష్కరించాలని, ఎస్‌టి, ఎస్‌సి, బీసీల సంక్షేమానికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర బస్సు జాతా వస్తుందని తెలిపారు. చీరాల గడియార స్తంభం సెంటర్లో జరిగే బహిరంగ సభకు జయప్రదం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, డి రమాదేవి, కేంద్రకమిటి సభ్యులు ఎంఎ గఫూర్ పాల్గొంటున్నారని తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు పి కొండయ్య, ఎం వసంతరావు, ఎల్ జయరాజు పాల్గొన్నారు.

చీరాలలో ప్రజారక్షణ భేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

పర్చూరు : సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం బాపట్ల జిల్లానాయకులు సిహెచ్ మజుందార్ కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన సిపిఎం పోస్టర్ గురువారం ఆవిష్కరించారు. ఈనెల 8న పర్చూరులో జరిగే సిపిఎం రాష్ట్ర బస్సు యాత్ర బహిరంగ సభకు ప్రజలు హాజరు కావాలని కోరారు. స్థానిక బొమ్మల సెంటర్లో జరిగే బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, పుణ్యవతి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండారు చిన్నదాసు, సుబ్బారావు, జకరయ్య, డేవిడ్, బుల్లయ్య పాల్గొన్నారు.

పర్చూరులో బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

అద్దంకి : నిత్యవసర వస్తువులు ధరలు ఎన్నడూ లేని విధంగా పెరిగాయని సిపిఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా రక్షణ భేరీ బస్సు యాత్రను జయప్రదం చేయాలని మండల పాదయాత్రను గురువారం ప్రారంభించారు. మహిళా కార్మికుల సైతం మేమున్నామని ప్రజారక్షణ భేరీ బస్సుయాత్ర కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 7న జరిగే సిపిఎం బస్సు యాత్ర జయప్రదం చేయాలని కోరారు. పట్టణ, గ్రామీణ ప్రాంతం కార్మిక, కర్షకులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు, సర్‌ఛార్జీలు, ఇంధన చార్జీల పేరుతో ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. అద్దంకి ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మరణించిన వారి కుటుంబాలు వీధిపాలవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు కారణం బైపాస్ రోడ్డు లేకపోవడమేనని అన్నారు. అంతర్గత రోడ్లు, మంచినీటి పైపులు వేసేందుకు త్రవ్వడం వలన రోడ్లు గుంతలమయం అయ్యాయని అన్నారు. పట్టణ ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మహిళలుపాల్గొన్నారు.

అద్దంకి పాదయాత్రలో మాట్లాడుతున్న సిపిఎం నేత తంగిరాల

క్రీడాకారులను అభినందిస్తున్న వల్లభనేని బుచ్చయ్యచౌదరి

క్రీడాకారులకు బహుమతులు

ప్రజాశక్తి - నగరం

నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని అంతర కళశాలల క్రీడా పోటీలు అక్టోబరు 31 నుండి నవంబర్ 1వరకు నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంటర్ కాలేజి పురుషుల కబడ్డీ పోటీల్లో శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల విద్యార్థులు తృతీయ బహుమతి పొందారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి విజేతలను అభినందించారు. క్రీడలు మానసిక శారీరక వికాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు మరింత ఉత్సాహంతో క్రీడలలో పాల్గొనాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ తమ కళాశాలకు బహుమతి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని బహుమతులు సాధించాలని విద్యార్థులను ఉత్తేజపర్చారు. కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, వైస్ ప్రిన్సిపాల్ పూషడపు వెంకట నారాయణ, అమరేష్ రెడ్డి విజేతలను, బహుమతి పొందటంలో కృషి చేసిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి సాంబమూర్తిని అభినందించారు.ద

సాగునీరు ఇచ్చి పంటలు కాపాడాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

నీళ్లు లేక ఎండిన వరి పైరు చూపుతున్న రైతు

సాగు నీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఇప్పటివరకు అర కొరగా వచ్చిన నీటితో రైతులు సరిపెట్టుకున్నారు. కాలువల లో నీటిమట్టం పూర్తిగా అడుగంటడంతో నీరు అందక పంట వడలిపోతుంది. మండ లంలో 20వేల హెక్టార్లలో వరి పంట సాగు అవుతుండగా 50శాతానికిపైగా పైరులు నీటి కోసం ఎదురుచూస్తుంది. పొన్నపల్లి, నడింపల్లి, రాజోలు, ఆరేపల్లి, బలుసులపాలెం, రాంబట్లపాలెం, చెరుకుపల్లి, గుల్లపల్లి గ్రామాల పరిధిలో వరి పంట నష్టపోయే దిశలో ఉంది. కాలువ చివరి భూములలో నీటిమట్టం అసలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత 2నెలలుగా సక్రమంగా వర్షాలు లేక, కాలువలలో నీటిమట్టం రాక ఇంజన్లతో అవకాశం ఉన్నవారు నీరు తోడుతున్నారు. అవకాశం లేనివారు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా కాలువలలో నీటిమట్టం పెంచి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

వివేకనంద సూక్తులు వివరిస్తున్న అచ్చదానందస్వామి

విద్యార్థులకు ఏకాగ్రత పరీక్ష

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు చీరాల వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏకాగ్రత పరీక్ష గురువారం నిర్వహించారు. శ్రీ అచ్చుతానంద స్వామి వివేకానంద స్వామి సందేశాన్ని పిల్లల చేత పలికించారు. సంస్కృత శ్లోకాలు, ఆంగ్ల భాషలో మహానీయుల సూక్తులు వల్లించారు. పలువురి స్ఫూర్తి దాయక వ్యక్తుల కథలు చెప్పారు. విద్యార్థినీ, విద్యార్థుల చేత మాట్లాడించారు. సమితి అధ్యక్షుడు మూర్తి, హెచ్ఎం భట్టిప్రోలు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు శంఖం లలితా పరమేశ్వరి, ఉమ్మిట్టి వేణుగోపాలరావు, లక్ష్మీనరసింహం, కెవి నారాయణరావు, బి మోహనరావు, విజయవర్ధన్‌రాజు, శివశంకర్, రత్నం, గురూజీ ప్రసన్న చైతన్య, నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చేనేతకు చేయూతనివ్వండి

బాపట్లలో చేనేత హస్తకళల ప్రదర్శన

ప్రజాశక్తి - బాపట్ల

చేనేతకు చేయూతనిచ్చి చేనేత కార్మికులను ఆదుకునేందుకు చేనేత వస్త్రాలను ధరించాలని జడ్పిటిసి ఎస్తేరు రాణి అన్నారు. స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో భావన ఋషి చేనేత హస్తకళ కార్మిక సేవాసమితి ఆధ్వర్యంలో చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత వస్త్రాలు నాణ్యత, మన్నికతో అందంగా ఉంటాయని అన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు దొరుకుతాయని అన్నారు. చేనేత కార్మికుల ఉత్పత్తులు పోచంపల్లి, నారాయణపేట, మంగళగిరి, కలంకారి బెడ్ షీట్లు రకరకాల డిజైన్లతో కూడిన వస్త్రాలు తక్కువ ధరకే లభిస్తాయని అన్నారు. ఈ ప్రదర్శను తిలకించి చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసి చేనేత కార్మికులకు చేయూతనిచ్చి జీవనోపాధికి తోర్పడాలని కోరారు. ఈ ప్రదర్శన ఈనెల 16వరకు ఉంటుందని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రదర్శన ఆర్గనైజర్ బట్టు సురేష్, అందే సింహాద్రి పాల్గొన్నారు.

చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి ఎస్తేరురాణి

వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని జిల్లా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎన్జీవో హోంలో గురువారం జరిగిన జిల్లా ప్రెస్ క్లబ్ మొట్ట మొదటి ఆవిష్కరణ సభలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. ప్రెస్ క్లబ్‌లో సభ్యులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, నివేశన స్థలాలు, ఇతర పథకాలు జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గాల స్థాయిలో ప్రెస్ క్లబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నా మని అన్నారు. ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు గా వేజెండ్ల శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు, ప్రెస్ క్లబ్ లీగల్ సెల్ అడ్వైజర్‌గా ఆకునూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గుడిమోటి అశోక్ కుమార్ (చీరాల), మద్దిబోయిన గోపి (కర్లపాలెం), నందిపాటి శ్రీరామ్ సునీల్ (పిట్టలవానిపాలెం), షేక్ మహబూబ్ సుభాని (బాపట్ల), హెచ్ఎం టివి రిపోర్టర్ (అద్దంకి). ప్రధాన కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ (బాపట్ల), సంయుక్త కార్యదర్శులు ఎం కిషోర్ (రేపల్లె), పాలపర్తి రాము (బాపట్ల), పరిశా వెంకట్ (బాపట్ల), బోగ్గవరపు శివ (బాపట్ల), కోశాధికారి బి ఆంజనేయులు (బాపట్ల), గౌరవ సలహాదారులు ఈగం ప్రసాదరావు, గొర్ల శ్రీనివాసరావు, నరసిహంరావు, పల్లపోలు మురళికృష్ణ, దర్శి హరిబాబు, షేక్ కరిం, చీమల దిన్నె నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులను సన్మానించారు.

సీనియర్ జర్నలిస్టును సన్మానిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు మనోజ్

8న విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడానికి నిరసనగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నవంబర్ 8న విద్యాసంస్థల బందును నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్‌కుమార్ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మానుకోవాలని అన్నారు. కడపలో ప్రభుత్వ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ, విద్యార్థి, యువజన సంఘాల పిలుపుమేరకు నవంబర్ 8న జరగనున్న విద్యాసంస్థల రాష్ట్ర వ్యాప్తంగా బందు విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం గోడ పత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు వసంత్, సుదీష్ పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బొల్లాపల్లిలో నేత్రదానం చేశారు. గ్రామానికి చెందిన వలేటి బుల్లేయ్య (80)మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో గుంటూరు శంకర కంటి వైద్యశాలకు సమాచారం అందించారు. వైద్యులు బొల్లాపల్లి వచ్చి కార్నియాలను గురువారం సేకరించారు. రోటరీ అవయవదాన కమిటి ప్రతినిధులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు దాత భార్య లక్ష్మీకాంతమ్మ, కుమారులు హనుమంతరావు, నాగమల్లేశ్వరరావు, ప్రసాదు, కుమార్తె శాంతకుమారిలను అభినందించారు.

వలేటి బుల్లయ్య

30 నెలలు..16 మంది కార్యదర్శులు..

- రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల నిర్ణయాలే కారణం
- ముందుకు సాగని అభివృద్ధి పనులు
- కాకుటూరువారిపాలెం పంచాయతీ దుస్థితి ఇదీ..

కాకుటూరివారిపాలెం పంచాయతీ కార్యాలయం

ప్రజాశక్తి-టంగుటూరు

30 నెలల కాలంలో ఒకరు కాదు..ఇద్దరు కాదు.. దాదాపు 16 మంది పంచాయతీ కార్యదర్శులు మారారు. మండల పరిధిలోని కాకుటూరువారిపాలెం గ్రామ పంచాయతీలో ఈ ఘటన చోటు చేసుకుంది. 2, 500 మంది జనాభా ఉన్న ఈ గ్రామపంచాయతీలో ప్రతి నిత్యం కొందరు నాయకులు రాజకీయ సష్టిస్తున్నారు. దీంతో పంచాయతీ అభివృద్ధి నోచడం లేదు. అభివద్ధి పనులు చేపట్టేందుకు పంచాయతీ పాలకవర్గం తీర్మానం ఇచ్చినప్పటికీ ఆ పనులు అడుగు ముందుకు పడని దుస్థితి ఉంది. అధికారులు పంచాయతీ కార్యదర్శిని నియమిస్తే నాలుగైదు నెలలు కూడా పనిచేయకుండానే వారు పారిపోతున్న పరిస్థితి ఉంది. ఓవైపు రాజకీయ ఒత్తిళ్లు.. మరోవైపు అధికారుల అనాలోచిత నిర్ణయాలే అందుకు కారణంగా భావిస్తున్నారు. కార్యదర్శులు సక్రమంగా లేనందున పంచాయతీకి రావాల్సిన ఇంటి పన్నులు, ఇతర ఆదాయవనరులు సైతం మరుగున పడ్డాయి. 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. గెలుపొందిన సర్పంచి 3 నెలల తర్వాత ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ నిధుల లేమితో పంచాయతీలో చెప్పుకోదగ్గ అభివద్ధి పని ఒక్కటి కూడా చేపట్టలేదు. పాలకవర్గం ఏర్పడిన తరువాత కాకుటూరివారిపాలెం పంచాయతీలో తొలుత పద్మావతి కార్యదర్శిగా విధులు నిర్వహించారు. పద్మావతి మొదలు ఇప్పటి ఇన్‌ఛార్జి కార్యదర్శి నర్రా జగదీష్ బాబు వరకూ 16 మంది కార్యదర్శులు మారారు. ఈ పంచాయతీకి నియమితులైన కార్యదర్శి రావడం. వెంటనే వెళ్లిపోవడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. ప్రస్తుతం ఈ పంచాయతీకి ఇన్‌ఛార్జి కార్యదర్శిగా టంగుటూరు పంచాయతీ కార్యదర్శి, మండల ఇఒపిఆర్‌డి గా విధులు నిర్వహిస్తున్న నర్రా జగదీష్ బాబు వ్యవహరిస్తున్నారు. ఆయన కూడా ఈ పంచాయతీ నాకొద్దు బాబోయ్ అంటూ.. గత నెల 24న ఎంపిడిఒ, పంచాయతీ ఉన్నతాధికారులకు లెటర్ అందజేశాడు. పాలకవర్గం ప్రారంభం నుంచి చేపట్టిన పనులు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామంలోని అంతర్గత రోడ్లు, కల్వర్టులు, దళిత కాలనీలోని గ్రావెల్ వర్క్ పనులు కూడా వాయిదా పడ్డాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాకుటూరు వారిపాలెం గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శిని నియమించి, సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయం గురించి టంగుటూరు ఎంపిడిఒ రత్నజ్యోతిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయం సిబ్బంది

బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయం

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల కేంద్రమైన కొత్తపట్నంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా డ్రాప్ ప్రూపింగ్ మోడల్‌ను కోమట్ల నాంచార్లు రెడ్డి పొలంలో గురవారం సాగు చేశారు. ఇందులో భాగంగా మూడు అడుగులకు ఆముదం, కంది, అలసంద, గోరుచిక్కుడు,సజ్జ పంట సాగు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది వికాస్ రెడ్డి,నరసింహులు,రెడ్డెప్ప, దివాకర్, ఐసిఆర్‌పిలు భాగ్యలక్ష్మి భవాని దుర్గ, పట్టణ సునీత, యమున, సఖియా రాఘవరెడ్డి ప్రకాష్ రావు, మోడల్ మేకర్ నాంచార్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు

రోగులకు మందులు అందజేస్తున్న వైద్యసిబ్బంది

ఆయుర్వేద వైద్యశిబిరం

ప్రజాశక్తి-టంగుటూరు

ఆయుర్వేద మందులు అందరికీ ఆమోదయోగ్యమని టంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. మండలపరిధిలోని ఆలకూరపాడు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద మందులు ఏ వయసు వారికైనా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా పనిచేస్తాయన్నారు. అనంతరం వైద్య శిబిరం వద్దకు విచ్చేసిన గ్రామస్తులు, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్, సిబ్బంది శ్రీహరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

సుభాష్‌చంద్రబోస్(ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ తండ్రి మలగా సుభాష్ చంద్రబోస్‌కు పలువురు రాజకీయ నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. సుభాష్ చంద్రబోస్ పెద్దకర్మ స్థానిక సమతానగర్‌లోని ఆయన నివాసం వద్ద గురువారం నిర్వహించారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, మున్సిపల్ అధికారులు బోస్ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి సంతనూత లపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే విజయ్ ఎకుమార్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, క్రియాశీల సభ్యుల శిక్షణ విభాగం చైర్మన్ ఈదర హరిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీను, అద్దంకి ఇన్‌ఛార్జి శ్రీకృష్ణ, గొర్రెపాటి శ్రీనివాసరావు, బోసు కుమారులు మలగా శ్రీను, మలగా రమేష్ ఉన్నారు.

పామూరులో ఇంటింటికీ టిడిపి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పామూరు

టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పామూరులో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని టిడిపి నేతలు నినాదాలు చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు ఇర్రి కోటిరెడ్డి, వీరబాబు, రామకష్ణ, టి.సుబ్బారావు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

'రాష్ట్రానికి జగనే కావాలి'

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక కొండపి రోడ్డులోని వైసిపి కార్యాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని పథకాలు, ప్రస్తుతం జగన్ పరిపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు, వాటి తీరుపై ప్రజలు ఆలోశించాలన్నారు. ప్రస్తుతం ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా నిరుపేదల బ్యాంకు ఖాతాలకు సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా జమచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌ఒసి అందజేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్ బాబు

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-మద్దిపాడు

సిఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు ఒంగోలులోని తన కార్యాలయంలో బాధితులకు గురువారం అందజేశారు. మద్దిపాడు మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన మార్నేని లాస్యకు కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. రూ.5 లక్షల చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. అదే గ్రామానికి చెందిన డొక్కా అభిరామ్‌కు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం రూ.12.50 వేల ఎల్‌ఒసిని అందజేశారు. ఇనమనమెల్లూరు గ్రామానికి చెందిన ఎడ్ల రిత్య రూ. 2 లక్షల చెక్కు, గుండె ఆపరేషన్ చేయించుకున్న కొలచనకోట కు చెందిన పివి.బ్రహ్మానందంకు రూ.1.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం గ్రామ సర్పంచి నారా సుబ్బారెడ్డి,దొడ్డవరం సొసైటీ అధ్యక్షుడురావూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన వారితో అశోక్‌బాబు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పంచాయతీకి చెందిన 20 ముస్లిం కుటుంబాల వారు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన 10 దళిత కుటుంబాలు ఇటీవల వైసిపిలో చేరారు. తాజాగా మరో 20 ముస్లిం కుటుంబాలవారు గురువారం వైసిపిలో చేరారు. స్థానిక కొండపి రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వరికూటి అశోక్ బాబు సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా అశోక బాబు వారికి కండువాలు కప్పి పార్టీల్కోి సాదరంగా ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, నాయకులు ఆనం సత్యానారాయణ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు టంగుటూరి రామకష్ణ, కొమ్ము సురేంద్ర, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

90 రోజుల్లో నివేశన స్థలం ఉత్తదే!

- పట్టాలు కోసం లబ్ధిదారుల ఎదురు చూపు
- జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో 4వేల దరఖాస్తులు

ప్రజాశక్తి - వేటపాలెం

నవరత్నాలు ఒక్కొక్కటిగా రాలిపోతున్నాయి. ఈ పాటికే సామాజిక పెన్షన్లలో ఎత్తున కోత పెట్టారు. ఎప్పుడు ఎపథకం పోతుందోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. బాపట్ల జిల్లా పూర్వ కలెక్టర్ విజయకష్ణన్ రెండు సంవత్సారాల క్రితం స్పందన హాలులో రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ప్రభుత్వం ప్రాధాన్యతగా గుర్తించి నిరుపేదలకు నివాసం కల్పించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 1995 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడాన్ని గురించి అసహనం వ్యక్తం చేశారు. స్థలాలు ఉన్నా అర్హులకు కేటాయించకపోవడంపై అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో ఏడాదిన్నర క్రితం 4 వేల మందికి 90రోజుల్లో ఇంటి స్థలం ఇస్తామని అధికారులు హడావిడి చేశారు. లబ్ధిదారులకు ప్లాట్ నెంబర్, పిఆర్‌కె నెంబర్‌తో స్తలాలు కేటాయించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు లబ్ధిదారులకు స్థలాలు చూపలేదు. హౌసింగ్ అధికారులు రుణాలు మంజూరు కాలేదని చెబుతున్నారు. వేటపాలెం మండలంలో 270 మందికి 90రోజుల్లో పట్టాలు ఇస్తామని ఆన్‌లైన్‌లో పాట్లు కేటాయించారు. దీంతోలబ్ధిదారులు పట్టాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గహా నిర్మాణ శాఖ అధికారులకు పిఆర్‌కె నెంబర్, ఇతర పత్రాలు అందజేసినా కొత్తవి మంజూరు కావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. వేటపాలెం పంచాయతీ రెడ్లలొంపలో అద్దెకుండే షేక్ కాలేషా భార్య పేరుతో ఆన్లైన్లో చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొణిజేటి చేనేతపురి పాతలే అవుట్లో సర్దుబాటు క్రింద ప్లాట్ నెంబర్ 1262, పిఆర్‌కె నెంబర్ 01457571 కేటాయించారు. ఆన్లైన్లో చూసుకొని వారు ఆనందపడ్డారు. పొజిషన్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగినా అదుగో ఇస్తాం, ఇదుగో ఇస్తామని చెబుతున్నారనే తప్ప, పట్టాలు ఇవ్వలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఏడాదిన్నరగా ఇదే సమాధానం చెబుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో కేటాయించిన లిస్ట్ వివరాలను చల్లారెడ్డిపాలెం విఆర్‌ఒ అడిగితే లబ్ధిదారుల జాబితా బయటకు ఇవ్వకూడదని చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమకు సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

చెక్కులు అందజేస్తున్న వాసవీ క్లబ్ నాయకులు

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు వాసవీక్లబ్ ఇంటర్ నేషనల్ ఉపాధ్యక్షుడు కొంజేటి వెంకట సురేష్ బాబు తెలిపారు.మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో స్వయం ఉపాధి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు గురువారం అందజేశారు. వాసవీ క్లబ్ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున ఎనిమిది మందికి రూ.2 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట సురేష్ మాట్లాడుతూ వాసవీ సభ్యులు రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రుణాలను వ్యాపారాలకు ఉపయోగించు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు దేసు రవిసుధాకర్ ,అమరా సుబ్బారావు, అమరా వేణు, పులకణం రాజా వాసవీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు : కలెక్టర్

గ్రామదర్శిని ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజలందరికీ మెరుగైన వసతులు, మేలైన ప్రభుత్వ సేవలు అందుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గ్రామదర్శిని కార్యక్రమం జిల్లావ్యాప్తంగా 70 గ్రామ పంచాయతీల్లో గురువారం ప్రారంభమైంది. అందులో భాగంగా బాపట్ల మండలం నందిరాజుతోట పంచాయతీలో జిల్లా కలెక్టర్ విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాడు-నేడు ద్వారా చేపట్టిన పాఠశాల్లో చేపట్టిన అభివద్ధి పనులు, అంగన్ వాడీ కేంద్రం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, పశువుల నీటి కోసం వినియోగించే చెరువును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హైదరపేటలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. నందిరాజుతోటలో గ్రామదర్శిని కార్యక్రమం ప్రారంభ సూచికగా మొక్కలు నాటి స్మతి వనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరంతరం ప్రజలతో ఆయన మమేకమై ప్రభుత్వ సేవలు, వసతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం ఎక్కడ అందుతుందో ఆ ప్రాంతం పురోభివద్ధిలో పయనిస్తుందని తెలిపారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరుతున్నాయా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామదర్శిని కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పంచాయతీలలోని ప్రజల అవసరాలను గుర్తించి అత్యవసరమైన వాటిని యుద్ధ ప్రాతిపదికన సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పంచాయతీలను అధికారులు సందర్శించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించామన్నారు. పంచాయతీల్లో తాగునీటి సరఫరా, చెత్త సేకరణ ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ఏపీ పోర్టల్ సేవల దస్త్రాలు, సిబ్బంది పనితీరుకు సంబంధించిన దస్త్రాలు, హాజరు, స్పందన అర్జీలు, సేవలకు సంబంధించిన దస్త్రాలు, ఫిర్యాదుల సంబంధించిన దస్త్రాలను కల్టెకర్‌పరిశీలించారు. గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.20 లక్షలతో చేపట్టిన పనులు పూర్తి కావడం పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, చెరువు, శ్మశాన వాటికను ఆ పరిశీలించారు. సంపద తయారీ కేంద్రం ద్వారా వచ్చిన ఆదాయానికి సంబం ధించిన దస్త్రాలను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిం చారు. అక్కడ కోటి రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు, నూతన భవన నిర్మాణాలను పరిశీలించారు. 6, 9, 10 తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వంటగది, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యా బోధనపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల మాదిరిగానే విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి ఆయన సమాధానాలు రాబట్టారు. గణితం, సైన్స్ సబ్జెక్టులను బోధించారు. 177 మంది విద్యార్థులకు గాను 147 మంది హాజరుకావడంపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, రక్తహీనత, పోషణ లోపం రక్తనమూనాల సేకరణపై ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులు వయస్సుకు తగిన ఎత్తు, తగిన బరువు ఉన్నారా లేదా అని పరిశీలించారు. కలెక్టర్ వెంట బాపట్ల ఆర్‌డిఒ జి.రవీందర్, డిఎల్‌డిఒ శరత్ బాబు, తహశీల్దారు సుధారాణి, ఎంపిపి హరిబాబు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

'కంది' పోయిన రైతులు

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఒట్టిపోయిన బోరులు
- దెబ్బతిన్న కంది పంట
- నష్టాల బాటలో రైతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గత ఏడాది కందుల ధర బాగుండడంతో ఈ ఏడాది ఎక్కువ మంది కంది పంటను సైతం సాగు చేశారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో నాలుగు వేల ఎకరాల్లో రైతులు పంటను సాగు చేశారు.కొందరు వ్యవసాయ బోర్ల కింద సాగు చేశారు. మరికొందరు వర్షాలపై ఆధారపడి పంట సాగు చేశారు. మొదట్లో వర్షాలు కురవడంతో మొక్కలు కళకళలాడాయి. పచ్చగా, ఏపుగా పెరిగాయి. అంతలోనే వర్షం ముఖం చాటేయడంతో పెరుగుదల నిలిచిపోయింది. బెట్టకొచ్చింది. అరకొరగా వస్తున్న పూత, పిందె రాలిపోతుంది. ఆకులు కూడా ఎండిపోతున్నాయి.

బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో..

నీటి మట్టం పడిపోవడంతో బోర్లకింద సాగు చేసిన కంది పంట బెట్టకొచ్చింది. బోర్లలో డ్రిల్లింగ్ చేయించి అదనపు పైపులు వేయించినా చుక్క నీరు రావడం లేదు. దీంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. గత్యంతరం లేక కొందరు తోటలను వరిలేశారు. మరికొందరు పశువుల మేతగా వదిలారు. దీంతో ఈ ఏడాది కంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొందరు రైతులు పంట సాగు కోసం అప్పులు తెచ్చారు. ఇప్పుడు ఆఅప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

వర్షాభావంతో ఎండిపోతున్న కందిపంట

కంది పంట ఎండిపోతుంది

రామావత్ బాలాజీ నాయక్, రైతు, మెట్టబోడు తాండా

గతేడాది కందుల ధరలు బాగుండడంతో ఈ ఏడాది ఐదు ఎకరాల్లో కంది సాగు చేశాను. మొక్కలు ఏపుగా పెరిగాయి. పూత, పిందె వచ్చింది. వ్యవసాయ బోర్ల ద్వారా రెండు తడులు నీళ్ల పెట్టాను. అంతలోనే బోర్లు ఒట్టిపోయాయి. నీటి తడులు పెట్టడం కుదరలేదు. దీంతో పూత, పిందె రాలిపోతుంది. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు.

ప్రభుత్వమే ఆదుకోవాలి

దేపావత్ కోటేశ్వర్లు నాయక్, రైతు

ఈ ఏడాది ఐదు ఎకరాల్లో కంది పంటను సాగు చేశానుకురూ. 70 వేల వరకూ పెట్టుబడి పెట్టాను. వర్షాలు లేక పంట బెట్టకొచ్చింది. కాపంతా ఎండిపోతుంది. పూత, పిందె రాలింది. గత్యంతరం లేక తోటను వదిలేశాను. ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి.

శాడిజాన్ని మరోమారు చూపించిన జగన్..

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగల్లు ఘటనలపైనా కేసుపెట్టి వేధించేందుకు ప్రయత్నించారని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నిన్నటికి నిన్న చంద్రబాబుకు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిందంటూ కేసు పెట్టి తన శాడిజాన్ని మరోమారు చూపించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు రాజకీయ సభల్లో పాల్గొనకూడదని, ప్రెస్ మీట్స్ పెట్ట కూడదంటూ హైకోర్టులో పిటిషన్లు వేసి జగన్‌రెడ్డి తన పిరికితనాన్ని బయటపెట్టుకున్నాడని అన్నారు. కేసులు పెట్టడం, నిందలేయడంతప్ప నాలుగున్నర సంవత్సరాలుగా చంద్రబాబుపై ఒక్క రూపాయికూడా అవినీతి చేశాడని నిరూపించలేకపోయారని అన్నారు. జీవోలిచ్చిన అజేయ కల్లాం 'రెడ్డి'ని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇంత వరకు కనీసం విచారణ కూడా చేయలేదని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జగన్ రెడ్డి మద్యం కుంభ కోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభ కోణాన్ని టిడిపి నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఏ కేసులో కూడా ఆధారాలు చూపలేని దౌర్భాగ్య ప్రభుత్వమని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ.24వేల కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి నిస్సిగ్గుగా టీడీపీపై, చంద్రబాబుపై నిందలేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని మద్యం అమ్మకాలు, తయారీ, సరఫరాపై జగన్‌రెడ్డి సీబీఐ విచారణ కోరగలడా? అని ప్రశ్నించారు. జగన్ అధికారంలోకి రాగానే తన మద్యం దోపిడీకి పనికొస్తాడని ఏరికోరి వాసుదేవరెడ్డిని తెలంగాణ నుండి ఎపికి రప్పించి ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా, డిస్టిలరీస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించాడని ఆరోపించారు. కల్తీ మద్యం అమ్ముతూ దాదాపు 40లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశాడని అన్నారు. 30వేల మంది బలైపోయారని అన్నారు. అధికారంలోకి వస్తే మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తా, ఫైవ్ స్టార్ హొటళ్లకు మాత్రమే పరిమితం చేస్తానని ఊరూరా తిరిగి జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మద్య నిషేధం చేసిన తర్వాతనే 2024ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని ప్రమాణం చేసి మాటతప్పి, మడమతిప్పాడని ఆరోపించారు.

జాతీయ రహదారిపై మట్టికుప్ప తొలగించిన అధికారులు

రహదారిపై మట్టి తొలగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జాతీయ రహదారి 216పై అడ్డుగా పోసిన మట్టిని అధికారులు గురువారం తొలగించారు. 'జాతీయ రహదారిపై ప్రమాదాలు' అనే శీర్షిక గురువారం ప్రజాశక్తి దినపత్రికలో కదనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన మట్టిని లారీలకు ఎత్తి బయటకు తరలించి రహదారిని శుభ్రపరిచారు. మండలంలోని కన్నెగంటివారిపాలెం, వరికుటివారిపాలెం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై రహదారి పనులు పూర్తికానందున వాహనాలు రాకపోకలు నియంత్రించేందుకు మట్టిని అడ్డుగా ఏర్పాటు చేశారు. భట్టిప్రోలు సమీపంలో సురేపల్లి వద్ద రైల్వే ట్రాక్‌పై ఏర్పాటు చేస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయినప్పటికీ వాహనాలు తిరుగుతుండటంతో పనులకు ఆటంకం కలుగుతుందని మట్టిని అడ్డుగా వేసామని, అయినప్పటికీ వాహనాల రాకపోకలు ఆగకపోగా ప్రమాదాల జరుగుతున్న దృష్ట్యా మట్టిని తొలగించినట్లు ఎన్‌హెచ్ ఏఈ పురుషోత్తమరాజు తెలిపారు. కాగా ఫ్లైఓవర్ అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని అన్నారు.

వైద్యశాలలో విచారణ చేస్తున్న అధికారిణి విజయలక్ష్మి

వైద్యశాలలో అధికారుల విచారణ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - అద్దంకి

ప్రభుత్వ వైద్యశాలలో కానుపైన గంటల వ్యవధిలోనే బాలింత మృతి చెందిన ఘటన పాఠకులకు విదితమే. ప్రజా సంఘాల ఫిర్యాదు మేరకు స్పందించిన ఉన్నత స్థాయి అధికారులు బృందం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సీనియర్ వైద్యురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం విచారణ చేశారు. వైద్యులు వాయిలా చౌదరి, నర్సులను పూర్తిస్థాయిలో విచారించి స్టేట్మెంట్ నమోదు చేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘ నాయకులతో మాట్లాడారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యురాలిని వెంటనే సస్పెండ్ చేసిన తరువాత విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విచారణ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కాన్పు అయిన తరువాత మృతి చెందగా ఉన్నత స్థాయి అధికారులు విచారణ నిమిత్తం ముగ్గురు వైద్యులను నియమించారని అన్నారు. కాన్పు తర్వాతే గుండెనొప్పి రావడంతో వెంటనే అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించే లోపే మృతి చెందినట్లు ఆమె చెప్పారు. సాధారణ కాన్పు అయ్యే క్రమంలో నర్సులు కాన్పు చేయవచ్చని అందులో ఇబ్బంది లేదని విజయలక్ష్మి తెలిపారు.ు

అన్న ప్రసాదం ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని భవానీ సెంటర్‌లో గల వేయిస్తంభాల గుడిలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొట్టిపాటిరవికుమార్ గురువారం ప్రారంభించారు. 41రోజుల మండల దీక్ష అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షతో ఉభయ సంధ్యల్లో చన్నీళ్ల స్నానంతో మొదలై, మధ్యాహ్న వేళల్లో భిక్ష, రాత్రివేళ అల్పాహారంతో సరి పెట్టుకొని అస్కలిత బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ఎన్నో నియమాలతో ఒక్కో నియమం ఒక్కోవ్యక్తిత్వ పాఠమని అన్నారు.

ఇంటింటికీ టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

బాబుతోనే రాష్ట్ర ప్రగతి

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట, నా బాట కార్యక్రమాన్ని పట్టణంలోని 1వ వార్డు రామకృష్ణ పురం రామాలయం వద్ద నుండి గురువారం ప్రారంభించారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి విధానాలను మహిళలకు వివరించారు. ఇంటింటికి తిరిగి ప్రతి మహిళకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, టిడిపి ప్రగతి, నరేంద్ర వర్మ పురోగతిని తెలియజేస్తూ కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు.

అప్పారావుకు నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

అప్పారావుకు నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని ముసలపాడు గ్రామానికి చెందిన గొట్టుముక్కల అప్పారావు (78) కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఆయన పెదకర్మ తెనాలిలోని హొటల్ గౌతం గ్రాండ్‌లో గురువారం నిర్వహించారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని అప్పారావు చిత్రపటానికి నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, వేమూరు ఎఎంసి మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, డాక్టర్ వేమూరు శేషగిరిరావు పాల్గొన్నారు.

గ్రామదర్శిని వాయిదా

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి, కొత్తపేట పంచాయతీలలో గ్రామదర్శిని నిర్వహించాల్సి ఉంది. అయితే కొత్తపేట పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జునరావు విశాఖపట్నంలో జరుగుతున్న అంతర్జాతీయ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండటంతో గ్రామదర్శిని వాయిదా వేశారు.

గ్రామదర్శినిలో వివిధ అంశాలపై పరిశీలన

పంచాయితీలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు, గోరిగపూడి, ఓలేరు గ్రామాల్లో మూడు బృందాలుగా గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా గురువారం పర్యటించి వివిధ అంశాలను పరిశీలించారు. గురిగిపూడి గ్రామానికి జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ అధికారిని వి వనజ, తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఓలేరు పంచాయతీకి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఎస్ విష్ణుమూర్తి, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, పెదపులివర్రు పంచాయతీకి ఐఆర్ఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్‌కె భాషా, ఈఓ పిఆర్ అండ్ ఆర్డి ఊహారాణి, ఎంఈఓ2 నీలం దేవరాజ్ బృందాలుగా వ్యవహరించారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, సచివాలయాలు, జగనన్న కాలనీలు, నాడు నేడు పనులు జరిగిన పాఠశాలలు వంటి వివిధ అంశాలను సమీక్షించారు. కార్యక్రమంలో సర్పంచులు నీలా ఉషారాణి, రమేష్, గరికపాటి మల్లికా వెంకటేశ్వరరావు, మేరుగ రంగారావు, కార్యదర్శులు జక్రియా, శ్రీదేవి పాల్గొన్నారు.

కారంచేడు : మండలంలో గ్రామదర్శిని కార్యక్రమం గురువారం నిర్వహించారు. జిల్లా అధికారులు మండలంలోని ఆదిపూడి, దగ్గుబాడు, స్వర్ణ గ్రామాలలో పర్యటించారు. గ్రామాల్లో స్థితిగతులు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా దగ్గుబాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు. పరిశీలన రిపోర్టును కలెక్టర్‌కు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఓ కె యల్లమందరావు, పంచాయతీరాజ్ ఎస్ హరేరామకృష్ణ, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి, ఇంచార్జి ఎంపీడీఓ పి లక్ష్మీనారాయణ, ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని ఎదుబాడు, నూతలపాడు, తూర్పుపెద్దివారిపాలెం, రమణయపాలెం, అడుసుమల్లి పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ దర్శిని కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామదర్శిని నందు ఎదుబాడు పంచాయతికి నిజాంపట్నం ఫిషరీస్ ఎడి సైదా, నూతలపాడు పంచాయతి అద్దంకి ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ఎ శ్రీనివాసులు, తూర్పుపెద్దివారిపాలెం పంచాయతికి జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె రమేష్ బాబు, రమణయపాలెం పంచాయతికి బాపట్ల ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ కె శ్రీనివాసరావు, అడుసుమల్లి పంచాయతికి రేపల్లె ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ఎవిఎల్ ప్రసాద్ పరిశీలనా అధికారులగా పరిశీలన చేశారు. రిపోర్టులను కలెక్టర్‌కు అందజేయనున్నారు.

వేటపాలెం : అంగన్వాడి కేంద్రంలో పిల్లల హాజరు శాతం చాలా తక్కువగా ఉన్నట్లు గ్రామదర్శిని స్పెషల్ ఆఫీసర్ పిల్లి విభూషణ్ తెలిపారు. మండలంలోని పందిళ్ళపల్లి పంచాయితీలో గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా పంచాయతీ, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్ వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, పాఠశాల విధులు, రికార్డులు దాదాపు 20 అంశాలను పరిశీలించి నివేదిక రూపొందించి కలెక్టర్‌కు అందజేయున్నట్లు తెలిపారు. జెడ్‌పి హై స్కూల్లో ఆర్వో ప్లాంట్ రిపేర్‌లో ఉండటం వలన పిల్లలకు త్రాగునీటి ఇబ్బంది ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చింతల రూతమ్మ, ఈఓఆర్‌డి సబ్జా శ్రీలక్ష్మి, ఎఓ ఐ కాశీ విశ్వనాథం, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఏపిఎం బూదాటి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవల్లి, ఎంఈఓ సుబ్బయ్య, పంచాయితీ కార్యదర్శి పి శారద పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న అధికారులు

చేనేత కార్మికులు టిడిపికి అండగా నిలవాలి

అవ్వారు సాంబయ్యను సన్మానిస్తున్న చేనేతలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత రంగం నానాటికి దిగజారుతున్న దృష్ట్యా చేనేత పురోభివృద్ధికి, చేనేత కార్మికులంతా టీడీపీకి అండగా ఉండాలని టిడిపి బాపట్ల జిల్లా పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ అవ్వారు సాంబయ్య కోరారు. మండలంలోని ఐలవరం గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలను కలిశారు. చేనేతతోపాటు వివిధ రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న నేతన్న నేస్తం రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల మందిపైగా చేనేత కార్మికులు ఉండగా కేవలం 80వేల మందికి మాత్రమే ఈ పథకం అమలు చేస్తుందని అన్నారు. దీనివలన మిగిలిన కార్మిక కుటుంబాలు తీవ్రంగా ఆందోళనకు గురవుతున్నాయని అన్నారు. చేనేత రంగం అభివృద్ధికి టిడిపి ప్రత్యేక మేనిఫెస్టో కూడా విడుదల చేయనున్నదని తెలిపారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉండి టిడిపిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చీరాల మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు విన్నకోట జగదీష్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులిమిడోల శివకుమార్, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి దీపాల ప్రసాద్, భట్టిప్రోలు క్లస్టర్ ఛైర్మన్ వామనపల్లి కోటేశ్వరరావు, నాయకులు యశోద కృష్ణ, మాచర్ల నాగరాజు, వంగర రమేష్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ స్థలం కబ్జాను ఆపాలి

సిపిఎం నగర కమిటీ డిమాండ్

స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కార్పొరేషన్ 33వ డివిజన్ పరిధిలో ఆర్టీసీ ఎంప్లాయిస్ కాలనీలోని కమ్యూనిటీ స్థలాన్ని అధికార పార్టీ నేతలు కబ్జా చేయాలని చూస్తున్నారని, దీనిని ఆపాలని సిపిఎం ఒంగోలు నగర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ స్థలాన్ని కబ్జా చేయటాన్ని స్థానిక నివాస ప్రజలు అడ్డుకోగా.. వారికి సిపిఎం పార్టీ ఒంగోలు నగర కమిటీ మద్దతు తెలిపి గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఆర్టీసీ ఎంప్లాయిస్ కాలనీగా ఏర్పడిందని, అప్పుడే ఉమ్మడిగా కమ్యూనిటీ స్థలాన్ని కేటాయించారన్నారు. ఖాళీగా ఉన్న స్థలాలపై అధికార పార్టీ స్థానిక నాయకులు కబ్జా చేయడం కోసం ఇంటి నిర్మాణం రూపంలో షెడ్, సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేస్తే స్థానికులు అడ్డుకున్నారన్నారు. ఈ విషయమై తాము జోక్యం చేసుకొని నివాసులకు అండగా నిలబడి కమ్యూనిటీ స్థలాన్ని కాపాడాలని మద్దతు తెలిపామన్నారు. సిపిఎం ఒంగోలు నగర నాయకులు ఎస్‌డి హుస్సేన్ మాట్లాడుతూ కమ్యూనిటీ స్థలాన్ని కాపాడాలని స్థానిక అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. ఈ స్థలానికి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని కమ్యూనిటీ స్థలానికి రక్షణగా సిపిఎం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి టి.సురేష్, ఎస్‌కె.హరికష్ణ, ఎస్కే జబ్బర్ పాల్గొన్నారు.

పేదల గుడిసెల తొలగింపు దుర్మార్గం

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి - ఒంగోలులో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అనంతపురం జిల్లాలో పేదల గుడిసెల తొలగింపు దుర్మార్గమని, సిపిఎం నేతలపై పోలీసుల దౌర్జన్యం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లా, గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో పేదల గుడిసెలపై ప్రభుత్వ దమనకాండ, పేదలు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంగోపాల్, జిల్లా నాయకులపై ఇటుకలపల్లి సిఐ నరేంద్రరెడ్డి దౌర్జన్యాన్ని ఖండిస్తూ ఒంగోలు సాగర్ సెంటర్‌లో గురువారం నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జివి కొండారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా కల్లూరు గ్రామంలో 150 మంది పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. ప్రభుత్వం పోలీసులు పేదల గుడిసెలు తొలగించేందుకు ప్రయత్నించారని, అడ్డుకోబోయిన సిపిఎం నాయకులను అసభ్య పదజాలంతో దూషిస్తూ కాలర్ పట్టుకుని సిఐ దౌర్జన్యం చేసి రౌడీలాగా వ్యవహరించారన్నారు. ఈ విషయాన్ని సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకుంటూ పేదలపై దౌర్జన్యం చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వైసిపి నాయకులు, పోలీసులు అత్యంత కిరాతకంగా దౌర్జన్యం చేయటం పేదల సామాన్లను ముక్కలు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా పేదలకు పట్టాలు ఇవ్వాలని, దౌర్జన్యం చేసిన సిఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పేదలు-ధనికులకు మధ్య రాష్ట్రంలో పోరాటం జరుగుతుందని చెప్పే ముఖ్యమంత్రి పేదలపై దౌర్జన్యం, గుడిసెలు కూల్చివేయటాన్ని ఏ విధంగా చూస్తారో చెప్పాలని కోరారు. తక్షణం పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కల్పన బి రఘురామ్, వి. బాలకోటయ్య, సిహెచ్ వినోద్, సిపిఎం నగర కమిటీ సభ్యులు టి.మహేష్, యస్.డి హుస్సేన్, దారా వెంకటేశ్వర్లు, ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వర్షాభావంతో పంట నష్టపోయిన రైతులకు

ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

పంటలను పరిశీలిస్తున్న కె.రామకృష్ణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్రంలో వర్షాభావంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యర్రగొండపాలెంలో సీపీఐ రాష్ట్ర బందం వర్షాభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 18 జిల్లాల్లో దుర్భరమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో దాదాపు 400 మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ రాష్ట్రంలో ఖరీఫ్‌లో వేయవలసిన పంట 30 లక్షల వరకు తగ్గిందన్నారు. పశ్చిమ ప్రాంతంలో కొంతమంది రైతులు పొలం సాగు చేయలేదని అన్నారు. వేసిన పంటలకు పూర్తిగా నీరు అందక వ్యవసాయం చేయడానికి రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పొగాకు పంటకు డ్రిప్పుతో నీరు అందించేందుకు కూడా వసతి లేకుండా పోయిందన్నారు. పశ్చిమ ప్రాంతంలో వేసిన పత్తి, మిర్చి ఇతర పంటలకు ఒక్క రూపాయి కూడా వచ్చే అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. వేసిన పంటలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం గురించి, రైతుల గురించి పట్టించుకునే మంత్రి, ఎమ్మెల్యేలు లేరన్నారు. సిఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పంట బాట పట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మండలాలన్నీ వర్షపు శాతం ఎంత ఉందని అంచనా వేసి తక్కువ వర్షపాతం ఉన్న మండలాలన్నీ కూడా కరువు మండలాలుగా ప్రకటించి నష్టపరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. వ్యవసాయం చేసేందుకు బ్యాంకులో తీసుకున్న అప్పును రైతులకు రుణమాఫీని చేయాలన్నారు. పొలాలను పరిశీలించిన అనంతరం నివేదికలను సమర్పించి రైతుల సంఘాలు, కార్మిక సంఘాలు, కూలీ సంఘాలు ఇతర రాజకీయ పార్టీలతో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు టిసిఎస్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కష్ణ గౌడ్, నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య రైతు సంఘం నాయకులు సాంబశివయ్య వీరాయిపాలెం రైతులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం

ప్రజారక్షణ భేరిలో పాల్గొద్దాం

కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సామాజిక న్యాయం కోసం ప్రజారక్షణభేరి లో పాల్గొనాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. స్థానిక కెవిపిఎస్ జిల్లా కార్యాలయం లో గురువారం సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అధ్యక్షులు జవ్వాజి రాజు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాస రావు మాట్లా డుతూ అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరీలో పాల్గొ ని సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న వారి పక్షాన నిలబడదామన్నారు. ఈ నెల 15న ప్రజారక్షణ భేరి పేరుతో విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఎం ఈ పాటికే ప్రకటించిందన్నారు. ముందుగా మూడు ప్రాంతాల నుండి బస్సు యాత్రలు బయలుదేరాయన్నారు. రాష్ట్ర రాజకీయాలు ప్రజా సమస్యలపై కాకుండా రాజకీయ పార్టీల సొంత ఎజెండాల చుట్టూ తిరుగుతున్నాయని, వీటిని ప్రజా సంక్షేమం వైపు మళ్లించాలనే తలపెట్టిన ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలోని దళితవాడల్లో తాగేందుకు మంచినీరు కూడా లేవని, విషజ్వరాలు పెరుగుతున్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. వీటిపై జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోని జ్వరాలకు మూల కారణాలు గుర్తించి నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వేణుగోపాలకష్ణ ఈ నెల 15 నుండి కుల గణన చేస్తామని చెబుతున్నారని, దీనికి ఎలాంటి చట్టబద్ధత, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ లేదని తెలిపారు. వలంటీర్లతో చేయిస్తామని చెబుతున్నారని, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి రెవెన్యూ యంత్రాంగం ద్వారానే ఈ సర్వే జరగాలన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులపై దాడులు, దౌర్జన్యాలు అత్యాచారాలు, అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజేష్, టి రామారావు, జేసురత్నం పాల్గొన్నారు.

ఘనంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

జెండాను ఆవిష్కరిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక గాంధీనగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎస్‌కె పీరు అధ్యక్షతన కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెఎఫ్.బాబు, మాజీ నాయకులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం రాజ్యాంగంలోని ప్రతి పౌరుడికి బతికే హక్కు, అందరికీ విద్య, ఉపాధి ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని కోరుతూ 1980 నవంబర్ 1, 2, 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రం లుధియానా నగరంలో డివైఎఫ్ఐని ఏర్పాటు చేశారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు అవిశ్రాంతంగా పోరాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తోందన్నారు. డివైఎఫ్ఐ 43 సంవత్సరాల కాలంలో దేశంలో ఘనమైన చరిత్రను నిర్మించిందని తెలిపారు. నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, దళితులు, ఆదివాసీలు మహిళలు, మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో యువత అభివద్ధి చెందాలంటే అందరికీ వారి శక్తి సామర్థ్యాలకు తగిన ఉపాధి కల్పించాల్సి ఉందని, మోడీ ప్రభుత్వం ఇందులో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పన కేంద్రాలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నారన్నారు. దేశంలో చిన్నచిన్న పరిశ్రమలు మూతపడేలాగా చేయడంతో 6 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయని వారు తెలిపారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలు, రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలను ఉన్న భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలిపారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసినా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి సిద్ధమైనా, కడపలో ఉక్కు నిర్మాణాన్ని చేయలేమని, ప్రత్యేక హెూదా ఇవ్వలేమని చెప్పినా అధికార ప్రతిపక్ష పార్టీలైన వైయస్సార్పీపి తెలుగుదేశం జనసేన మోడీ జపం మానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలో యువతీయువకులందరూ ఐక్యంగా ఉండి పోరాడి.. చదువుకు తగ్గ ఉద్యోగం, యువత సామర్థ్యానికి తగ్గ ఉపాధి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర నాయకులు ఎస్‌కె హరి కష్ణ, టి.సురేష్, వి.కార్తిక్, టి.దాసు, ఆర్.శ్రీను, ఎస్‌డి హుస్సేన్, ఎస్‌కె జబ్బార్, జాన్ బాషా, షకూర్ పాల్గొన్నారు.